W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

15-9-2025

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం జామా మసీద్ లో ఆదివారం అబ్దుల్లా, అమీనా బి దంపతుల ఏకైక సంతానం మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

03




09



# కొత్తగూడెం ఎయిర్ పోర్ట్‌పై కొత్త ఆశలు

## దసరాకు శుభవార్త

- సానుకూలంగా కేంద్రం నివేదికలు
- 2026 ఆరంభంలో పనుల దిశగా ప్రణాళికలు

భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్‌పై కొత్త ఆశలు చిగురించాయి. తెలంగాణ ప్రభుత్వం ద్వితీయశ్రేణి నగరాల్లో కొత్త ఎయిర్‌పోర్ట్‌ల ఏర్పాటుకు సానుకూలంగా ఉండగా, ఇప్పటికే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లపై లైన్ క్లియర్ అయింది. స్థలం విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందుల కారణంగా.. కాస్త ఆలస్యమైనా అటు కేంద్రం, ఇటు రాష్ట్రం కొత్త గూడెం ఎయిర్ పోర్ట్ పై పట్టుదలగా ఉన్నాయి.

కొత్తగూడెం-మహా

## ఐదేళ్ల పోరాటానికి విజయం



07

మండలం లోని అప్పలనరసింహాపురం మత్స్యపారిశ్రామిక సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెరువు కు సోసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లగా పోరాటం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించింది. గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వంను అందించారు.



03

## హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లల డిమాండ్‌ను నెరవేర్చాలి

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల పరిధిలోని మేకల తండా ఆశ్రమ పాఠశాల దీక్ష మందిరంలో జేపీసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ దీక్ష మంది రంలో అఖిల భారత కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయుట జీవో 64 అమ్ములు నిలిపివేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని మరియు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కామాటి వర్కర్లకు గత 30 సంవత్సరాలుగా పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా రమణారెడ్డి



**కూసుమంచి, సెప్టెంబర్ 14, మహా:** ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రమణారెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉద్యోగస్తుల సమస్యలపై చురుకుగా పరిష్కరిస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇరిగేషన్ ఉద్యోగస్తులు అందరూ కలిసి రమణారెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే పాలేరు గ్రామానికి చెందిన దాసరి వాసుదేవరాజు ఉపాధ్యక్షులుగా ఎన్నికైయ్యారు. ఎన్నిక పత్రాన్ని రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదల శ్రీనివాసరావు, టీఎన్జీవో ఎలక్షన్ ఆఫీసర్ బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. తనపై నమ్మకంతో వరుసగా రెండవ సారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఉద్యోగులందరికి, సంఘం జిల్లా, రాష్ట్ర బాధ్యులందరికి ధన్యవాదాలు తెలిపారు. మీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని హామి ఇచ్చారు. రమణారెడ్డి ఎన్నిక పట్ల కూసుమంచి మండల ప్రజలు, పాలేరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# గొందిగూడెం ఆశ్రమ పాఠశాల సందర్శన

**సంక్షేమ వసతి గృహాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ■ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి**

**అశ్వాపురం,మహా:** అశ్వాపురం మండలం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం, గొందిగూడెం గ్రామంలోని , ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని ,వారితో భోజనం చేయడం జరిగింది, అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో గాని విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యాహక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు, పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయి , ఈ ప్రభుత్వం అయినా సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు, గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు,వరుణ్, పవణ్ కళ్యాణ్,నాసిర్ తదితరులు పాల్గొన్నారు



# బాల్యవివాహ నిర్మూలనకై అవగాహన

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని కూనవరం మసీదు ప్రాంగణంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అశ్రఫ్ ప్రజా, ఎండి ఇస్మాయిల్ సమక్షంలో బాల్య వివాహాలపై హెచ్చరిక బోర్డులు మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ బాల్యవివాహం నేరమని, అది పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని తెలిపారు. ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో బాల్యవివాహాలు జరగకూడదని పురోహితులకు, ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. చట్టానికి విరుద్ధంగా బాల్యవివాహం జరిపితే బాల్యవివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా, రెండేళ్ల




జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఎవరికైనా బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 కు ఫిర్యాదు చేయాలని కోరారు. 2030 కల్లా బాల్యవివాహముక్త భారతదేశం లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని ఏఐడీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మౌనిక, మత పెద్దలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**అశ్వాపురం.మహా:** అశ్వాపురం ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని గొందిగూడెం కొత్తూరు గ్రామంలో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా వివిధ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు





లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యం అందించాలని సంకల్పంతో ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటేశ్వర రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**అశ్వాపురం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం జామా మసీద్ లో ఆదివారం అబ్దుల్లా, అమీనా బి దంపతుల ఏకైక సంతానం మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో మండలంలోని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జామా మసీద్ నుండి అశ్వాపురం ప్రధాన రహదారి మీదుగా గౌతమి నగర్ కాలనీ గేట్ నుండి గొందిగూడెం రోడ్డు వరకు భారీగా మహమ్మద్ ప్రవక్త నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా జామా మసీద్ మత గురువు ప్రవక్త పుట్టిన రోజు, వారి జీవనశైలి, వారి మహిమలు, యావత్ ప్రజానీకానికి వారిచ్చిన సందేశాన్ని వివరిస్తూ... సద్ మార్గంలో నడవాలని, విరివిరిగా దానధర్మాలు చేయాలని, జకాత్, ఫిత్రా, ఐదు పూటల నమాజు చేయాలని, జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్రలో భాగంగా మక్కాను దర్శించాలని, పరమత సహనం పాటించాలని, అందరితో సోదర భావంతో మెలగాలని, శాంతి, అహింస మార్గంలో నడవాలని, వారు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి అమలు చేయాలని, దానివల్ల సమస్త మానవాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని సూచించారు. తరువాత మండలంలోని ముస్లిం సోదరులు, మహిళలు, పిల్లలు,పెద్దలు అందరికీ బోధనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో...మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులు, జామా మసీద్ కమిటీ సభ్యులు,మత గురువులు, మత పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# జియోథర్మల్ ప్రాజెక్టు పరిశీలజిన

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామంలోని సింగరేణి జియోథర్మల్ విద్యుత్ ప్రాజెక్టును ఆదివారం డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు పరిశీలించారు. డైరెక్టర్ తో పాటు ఈ పర్యటనలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సునీల్ కుమార్, జనరల్ మేనేజర్ ఎస్ఎస్ మాయల్, జనరల్ మేనేజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మొదటగా పగిడేరు సింగరేణి జియోథర్మల్ విద్యుత్ ప్లాంటును సందర్శించారు. ప్రస్తుతం ప్లాంట్ లో 20 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై సంబంధిత అధికారులతో డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ చర్చించారు. తరువాత పీకే ఓసి–2 గనిని వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా గనుల్లో చేరే వర్షపు నీటిని బయటకు పంపించే చర్యలు తీసుకోవాలని, అందుకు సరిపడ విద్యుత్ మోటార్లు, సదుపాయాలు నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా నిరంతరాయంగా సాగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమాల అనంతరం డైరెక్టర్ ను ఏరియా అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిఎం ఆర్అండ్‌డీ కనకయ్య, జిఎం ఎక్స్‌ప్లోరేషన్ శ్రీనివాస్, ఏజీఎం పంకజ్, డిజిఎం ఎక్స్‌ప్లోరేషన్ రాజ్‌కుమార్, డిజిఎం ఆర్అండ్‌డీ శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ బి శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ప్లాంట్ ఆఫీసర్ వీరభద్రరావు, ఎస్ఓ టు జిఎం బి శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బిఎస్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీకే ఓసి వీరభద్రుడు, పీకే ఓసి–2 మేనేజర్ సురేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె శ్రీనివాస్, ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బబ్బుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లల డిమాండ్‌ను నెరవేర్చాలి

**చాలీచాలని జీతాలతో అవస్థలు ■ దీక్ష శిబిరాన్ని సందర్శించిన భూక్యా శివనాయక్**




**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల పరిధిలోని మేకల తండా ఆశ్రమ పాఠశాల దీక్ష మందిరంలో జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ దీక్ష మందిరంలో అఖిల భారత కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయుట జీవో 64 అమ్మలు నిలిపివేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని మరియు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కామాటి వర్కర్లకు గత 30 సంవత్సరాలుగా పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు కల్పించారు. దాన్ని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి కావున జీవో 64 అమ్మలను నిలిపివేయాలని ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కిలర్ గెజిట్ ప్రకారం విధిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 64 తో తగ్గుతున్న వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 64 ను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మలు చేయుట వలన గిరిజన కార్మిక వేతనాలకు నేలకు 4వేల నుండి 15 వేల వరకు తగ్గుతున్నాయి ఫలితంగా ఖమ్మం జిల్లాలో ఒక్కొక్క వర్కర్ కు సుమారుగా 45 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపోతున్నారు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తక్షణమే స్పందించి న్యాయమైన పోరాటం చేస్తున్న హాస్టల్ కార్మికులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భూక్య రమేష్, బాల్ సింగ్, కృష్ణ, పద్మ, శ్రీను, శాంతి, నాగేశ్వరరావు,కౌసల్య, వెంకట్రాం,,జి పద్మ, పాల్గొన్నారు

# కూసుమంచి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం పలు గ్రామాల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. చౌటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూకల మల్లయ్య కుమారుడు సాయి ఇటీవలే మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్ళి నూకల మల్లయ్యను పరామర్శించారు. అనంతరం పెరిక సింగారం గ్రామంలో తిప్పని భుజంగారెడ్డి, ఆవుల మురళీలు, దేవునితండా గ్రామానికి చెందిన బానోతు రాందాస్ అనారోగ్యం బాధపడుతుండగా వారి ఇండ్లకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసు మంచి మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా, మాజీ ప్రజా ప్రతినిధిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సభ్యుడు మృతి

### నివాళులర్పించిన పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**కూసుమంచి, మహా:** మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు అయినాల వెంకటేశ్వర్లు (56) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండు రమేష్ పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. ముందుగా డాక్టర్ వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, షేక్ .బషీరుద్దీన్, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి,బిక్కసాని గంగాధర్, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు, సిపిఎం సానుభూతిపరులు పాల్గొని నివాళు లర్పించారు



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 మహా :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండలం లోని చెరువుమాధారం లో ఆదివారం బూత్ స్థాయి కమిటి సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పేద ప్రజలకు అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రతీ బూత్ స్థాయి లో తప్పకుండా ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ నెల 17. న ప్రధాని మోడీ పుట్టిన రోజు వేడుకలను వాడ, వాడ లో ఘనంగా 'నిర్వహించాలని సూచించారు. పార్టీ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయి గోవిందరావు, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి, కొండా హర్షవర్ధన్, గెల్లా గిరి, గెల్లా ప్రవీణ్, నాగార్జున, తేజావత్ శ్రీనివాస్, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

**తల్లాడ, సెప్టెంబర్, 14( మహా):** వికలాంగులు, వితంతువులు, వృద్ధులు ,ఒంటరి మహిళల ఆసరా పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ 15వతేదిన (సోమవారం )జరిగే తల్లాడ తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు దుద్దుకూరి సురేష్ పిలుపు నిచ్చారు.ఆదివారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు నెలకు వికలాంగులకు రూ. 6వేలకు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ. 4వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 21నెలలలైనా పెంచకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.ఆసరా పింఛన్లు పెంపు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు.సమావేశంలో వి హెచ్ పి ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మోదుగు కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు ఎక్కిరాల నాగేశ్వరరావు, నాయకులు తడికమళ్ళ కృష్ణ, రావూరి కృష్ణ, అద్దంకి నరసింహారావు,తేళ్ళపుట్ట ఆదాం, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా అందజేత







**కూసుమంచి, సెప్టెంబర్ 14, మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు, గోపాలరావుపేట గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద రూ.10వేల చొప్పున రూ. 40వేలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. ముందుగా చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం భరోసా డబ్బులను అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, కాసాని వెంకన్న, లక్ష్మయ్య, ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.. కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో ఇటీవలే మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శీనన్న ఆత్మీయ భరోసా డబ్బులను పంపిణి చేశారు. కుటుంబానికి రూ10వేలను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ సహాయం మానవతా మన్ననుకు మారుపేరుగా నిలుస్తుంది అని వారు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, చెన్నా మోహన్, శేఖర్ రెడ్డి, జిల్లపల్లి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందాళ విస్తృత పర్యటన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 మహా :** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మండలం లోని పైనంపల్లి లో పలువురు కుటుంబాలను సందర్శించారు. చిన్నారులను ఆశ్వీరదించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడారు.. యూరియా అందుతుందా లేదా, పలు స్థానిక సమస్యల పై ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరకు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, పైనంపల్లి సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నాయకులు కమదన ప్రవీణ్, శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు: కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్-14,మహా:** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు. ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.









# టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

## టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



**ఖమ్మం, మహా:** పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు గార్ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హెూంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పీఆర్టీయు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు
తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ రహదారుల నిర్మాణ పనుల భూసేకరణ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్-14, మహా:** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జి, వియుపి లు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు. నాగపూర్-అమరావతి ప్యాకేజి-1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఐదేళ్ల పోరాటానికి విజయం

- నూతనంగా మత్స్య సోసైటీ ఏర్పాటు
- 64 మందికి సభ్యత్వం అందించిన ప్రభుత్వం
- అప్పలనరసింహాపురంలో మత్స్యకారుల జాతర

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 మహా:** మండలం లోని అప్పలనరసింహాపురం మత్స్యపారిశ్రామిక సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెరువు కు సోసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లగా పోరాటం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించింది. గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వం ను అందించారు. కొత్తగా సోసైటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మత్స్యకారులు చెరువు వద్ద సంబురాలు నిర్వహించారు. జాతర నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడారు...మత్స్యకారులను ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సోసైటీని ఏర్పాటు చేసి తమకు సహకరించిన మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సోసైటీ ప్రతినిధులు తోట వీరభద్రయ్య, శీలం వెంకటేశ్వర్లు, శీలం వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, బొమ్మకంటి చలమయ్య పాల్గొన్నారు.




# రిటైర్మెంట్ బెన్ఫిట్స్ను విడుదల చేయండి: జేఏసి డిమాండ్

**ఖమ్మం, మహా:** ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం వచ్చే బెన్ఫిట్స్ను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. జేఏసి సమావేశం ఆదివారం రిక్కాబజార్ హైస్కూల్లో సింగారపు – జయరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి –రావాల్సిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కమిటేషన్, గ్రాట్యూటి, న్యూ శాలరీ, జిఐఎస్, ఈఎల్ ఎన్ క్యాష్మెంట్స్, పిఆర్సి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రతినెల రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులకు చెల్లిస్తుందని వాటిలో ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీగా ఆందోళనకు సిద్దమవుతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాంచందర్రావు, శాంతయ్య, ఆదినారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**తిరుమలాయపాలెం,మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల మరణించిన మండల పరిధిలోని తాళ్ళచెరువు ,తిరుమలాయపాలెం, పిండ్రిప్రోలు, కేశవాపురం ,అజ్మీర తండా ,తెట్టెలపాడు ,దమ్మాయిగూడెం, పాతర్లపాడు, హైదర్ సాయిపేట ,చంద్రు తండా, గోల్ తండా, జోగులపాడు, మేడిద పల్లి ,ఏలువారిగూడెం, బీరోలు ,బచ్చోడు ,బచ్చోడు తండా, జూపెడ ,కాకరవాయి, సోలిపురం, సుద్దవాగు తండా ,రఘునాథ పాలెం, సుబ్లేడు, హస్నాబాద్, మహమ్మదాపురం, ఇస్లావత్ తండా గ్రామాలకు చెందిన కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ,మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, కాంగ్రెస్ మండల మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవికుమార్, ఉన్నం రాజశేఖర్ ,తాటికొండ కిరణ్ , రామసహాయం అరవింద్ రెడ్డి ,ఎంపిటిసిలు గొల్ల లింగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ ,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి ,షేక్ సైపుద్దీన్, చామకూరి శ్రీనివాస్ ,పప్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రోకటి సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన వనమా రాఘవ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 14, (మహా):** మండల పరిధి పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ, లాకావత్ గిరిబాబు తో కలిసి సురేష్ కుటుంబ సభ్యులను ఆదివారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ, జూలూ రుపాడు మండల కాంగ్రెస్ నాయకులు రాంశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్, సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, మద్దిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్ట్‌పై కొత్త ఆశలు



**కొత్తగూడెం-మహా:** భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ పై కొత్త ఆశలు చిగురించాయి. తెలంగాణ ప్రభుత్వం ద్వితీయశ్రేణి నగరాల్లో కొత్త ఎయిర్ పోర్ట్ ల ఏర్పాటుకు సానుకూలంగా ఉండగా, ఇప్పటికే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ లపై లైన్ క్లియర్ అయింది. స్థలం విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందుల కారణంగా.. కాస్త ఆలస్యమైనా అటు కేంద్రం, ఇటు రాష్ట్రం కొత్త గూడెం ఎయిర్ పోర్ట్ పై పట్టుదలగా ఉన్నాయి. అసలు రాష్ట్రంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ తర్వాత కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ మాత్రమే ప్రతిపాదన ఉండగా, కేంద్ర విమానయాన శాఖ వర్గాలు మొదటినుండీ దీనిపై ఆసక్తిగా ఉన్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే.. వరంగల్ తో పాటే కొత్తగూడెం ప్రకటన వచ్చేది. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు స్థలసమస్య కారణంగా వాయిదా పడింది. ఇపుడు ఆ సమస్యపై కూడా స్పష్టత వచ్చింది. కేంద్రప్రభుత్వమే భద్రాద్రి రామాలయ ప్రాశస్త్యం, హైదరాబాద్ నుండి దూరం రీత్యా దీనిని ఫాలో అప్ చేస్తోం ది. భద్రాద్రి కొత్తగూడె విమానాశ్రయం కోసం స్థలం కావాలని ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గతంలో తెలిపారు. మొదట సూచించిన స్థలం ఫీజిబులిటీ లేకపోగా, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ప్రత్యామ్నాయ స్థలంపై చొరవచూపారు అధికారులు పలుమార్లు ప్రతిపాదిత స్థలం సందర్శించి సర్వేలు కూడా జరిపారు. ఈ నేపథ్యంలో స్టడీరిపోర్ట్ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర అధికారులు ఓకే అనుకుంటే.. దసరా నాటికి కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

## కేంద్రం రెడీ.. ముఖ్యమంత్రి పట్టు

తెలంగాణలో నూతన ఎయిర్ పోర్టులపై ముఖ్యమంత్రి రేవంత్ పట్టుదలగా ఉన్నారు. ఇప్పటికే వరంగల్ మామునూరు, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ లపై కేంద్రం సానుకూలంగా ఉండగా, భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసింది. ఇదే పంథాలో కొత్తగూడెం, రామగుండం, నిజామాబాద్ జక్రాన్ పల్లి ఎయిర్ పోర్ట్ లకు కూడా రాష్ట్ర సర్కార్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మూడింటిలో మొట్టమొదటిగా కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్ లభించబోతున్నదని, దసరాకు శుభవార్త వింటారని దీనిని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వవర్గాలు తెలిపాయి. కేంద్ర విమానయానశాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ ఎయిర్ పోర్ట్ పై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తుండడంతో 2026లో పనుల ప్రారంభం దిశగా అంతర్గత ప్రణాళికలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఎయిర్ పోర్ట్ రాకతో కొత్తగూడెం జిల్లాకు మహర్దశ లభించనుంది.